ప్రజల మాట ప్రగతి బాట

మేడ్చల్ నియోజకవర్గం

# అభివృద్ధికే ఓటు వేయండి

- బీఆర్ఎస్ మేడ్చల్ అభ్యర్థి, మంత్రి చామకూర మల్లారెడ్డి
- దమ్మాయిగూడ మున్సిపాలిటీలో విస్తృత ప్రచారం

మేడ్చల్ కలెక్టరేట్, నవంబర్ 25 : తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన సీఎం కేసీఆర్‌ను మూడోసారి సీఎం చేయాలని, అభివృద్ధికే ప్రజలంతా పట్టం కట్టాలని బీఆర్ఎస్ మేడ్చల్ అభ్యర్థి, రాష్ట్ర కార్మిక, ఉపాధిశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో శనివారం మంత్రి ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 10 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో చేసిన అభివృద్ధి కండ్ల ముందు కనిపిస్తుందన్నారు. దమ్మాయిగూడ మున్సిపాలిటీలో కోట్ల రూపాయిలతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. 3వ సారి అధికారంలోకి రాగానే మరిన్ని పథకాలు అమలు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వసుపతి ప్రణీతా శ్రీకాంత్‌గౌడ్, వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్‌రెడ్డి, పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి హరిగౌడ్, కౌన్సిలర్లు, కోఅప్షన్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

### హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్‌కే సాధ్యం : మంత్రి – పోచారంలో ఆత్మీయ సమ్మేళనాలు

ఘట్‌కేసర్ : సీఎం కేసీఆర్ మరోసారి విజయం సాధించి హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా నిలుస్తారని, ప్రజలంతా కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌ను ఆశీర్వదించాలని మంత్రి చామకూర మల్లారెడ్డి ప్రజలను కోరారు. శనివారం పోచారం మున్సిపాలిటీ ఇస్మాయిల్‌ఖాన్‌గూడ, యంనంపేట్, లక్ష్మినర్సింహకాలనీ, పోచారంల్లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనాల్లో మంత్రి మల్లారెడ్డి పాల్గొని మాట్లాడారు. ప్రజలు ఆశించిన విధంగా రాష్ట్రం అభివృద్ధి సాధించిందన్నారు. సీఎం కేసీఆర్ మహిళల సంక్షేమానికి పెద్దపీట వేసి అనేక పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించాలంటే 30న కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బి.కొండల్‌రెడ్డి, వైస్ చైర్మన్ రెడ్యానాయక్, కౌన్సిలర్లు బి.హరిప్రసాద్‌రావు, లక్ష్మి, ధనలక్ష్మి, మమత రాణి, రాజశేఖర్, బాల్‌రెడ్డి, సాయిరెడ్డి, వెంకటేశ్‌గౌడ్, పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి,కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



బండ్లగూడ 4వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి మల్లారెడ్డిపై పూల వర్షం కురిపించిన మహిళలు





అన్నోజిగూడ లక్ష్మినర్సింహకాలనీలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడుతున్న మంత్రి చామకూర మల్లారెడ్డి, భారీ సంఖ్యలో పాల్గొన్న మహిళలు



బండ్లగూడలో డమ్మీ ఈవీఎం ద్వారా ఓటు వేసే విధానాన్ని వివరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు తిరుపతిరెడ్డి,శ్రీనివాస్ గౌడ్, తదితరులు



బండ్లగూడలో ఓటర్లకు బీఆర్ఎస్ కరపత్రాలను అందజేస్తున్న కౌన్సిలర్ కొత్త సురేఖభాస్కర్‌గౌడ్, నాయకులు



శామీర్‌పేటలో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ ఎల్లూబాయిబాబు, ఉపసర్పంచ్ రమేశ్ యాదవ్, వార్డు సభ్యుడు శ్రీకాంత్ గౌడ్, తదితరులు



కీసరలో మ్యానిఫెస్టో కరపత్రాన్ని అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు





రాంపల్లి ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి చామకూర మల్లారెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న గౌడ సంఘం నేతలు, పాల్గొన్న మహిళలతో మంత్రి మల్లారెడ్డి – మేడ్చల్ కలెక్టరేట్

## విద్యార్థులు సాంకేతిక విజ్ఞానాన్ని పెంచుకోవాలి



కొండాపూర్‌లోని సంస్కృతి ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న సురేశ్ పల్లె

ఘట్‌కేసర్, నవంబర్ 25 : నూతన సాంకేతిక విజ్ఞానాన్ని పెంపొందించుకొని విద్యార్థులు రాణించాలని హనీవెల్ పరిశ్రమల డైరెక్టర్ సురేశ్ పల్లె అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ కొండాపూర్‌లోని సంస్కృతి ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం జరిగిన 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ యూత్ ఎంపవర్‌మెంట్' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక ప్రపంచంతో విద్యార్థులు పోటీపడాలని అన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ఎం.రమాకాంత్‌రెడ్డి, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉద్యోగ కల్పన శక్తులుగా ఎదుగాలి



రాంపల్లి కేజీఆర్ కళాశాలలో ప్రేరణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఓయూ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ కళాశాల ప్రిన్సిపాల్ డి.శ్రీరాములు

మేడ్చల్ కలెక్టరేట్, నవంబర్ 25: విద్యార్థులు ఉద్యోగార్థులుగా కాకుండా ఉద్యోగ కల్పన శక్తులుగా ఎదుగాలని ఓయూ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డి.శ్రీరాములు అన్నారు. రాంపల్లి కేజీఆర్ కళాశాలలో ఎంబీఏ మొదటి సంవత్సర విద్యార్థులకు శనివారం ప్రేరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారతదేశం అవతరించిందన్నారు. పారిశ్రామిక రంగంలో ఎంబీఏ విద్యార్థులకు అపారమైన అవకాశాలు ఉన్నాయని, నూతన పరిశ్రమల స్థాపనకు అవకాశాలున్నాయని విద్యార్థులు అందిపుచ్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ పీవీ రమణారావు, సెక్రటరీ కె.నితిన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, సభ్యులు దీపాలి, ప్రొఫెసర్లు రంగేశ్వర్‌రెడ్డి, సునీత, వేణు, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నేతల ప్రచారం



మంత్రి చామకూర మల్లారెడ్డికి ఓటేసి బీఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా ఉండాలని ఉప్పల్ 18వ డివిజన్ శ్రీనగర్‌కాలనీలో శనివారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి, నాయకులు గోలి వెంకట్‌రెడ్డి, కాటం రాజిరెడ్డి, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. – బోడుప్పల్, నవంబర్ 25



అలియాబాద్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న జడ్పీటీసీ అనితా లాలయ్య, సర్పంచ్ కుమార్‌యాదవ్, ఎంపీటీసీలు శ్రీనివాస్‌యాదవ్, అశోక్, తదితరులు – శామీర్‌పేట, నవంబర్ 25